# Plantation drive on Teachers Day at AIIMS Bibinagar

## నాటిన మొక్కలను సంరక్షించాలి

బీబీనగర్, న్యూస్‌టుడే: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో వైద్య విద్య అధ్యాపకులు, డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియాతో కలిసి మొక్కలు నాటారు. ఆసుపత్రి ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎన్ రాహుల్ నారంగ్, పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డాక్టర్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



**బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో డైరెక్టర్ వికాస్ భాటియాతో కలిసి మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**Source:** Eenadu **Dated:** 06-09-2021

బీబీనగర్, సెప్టెంబర్ 6 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'తల్లిదండ్రుల తర్వాత ఆ స్థానం దక్కేది ఉపాధ్యాయులకే అని, ప్రతి ఒక్కరికీ నైతికత, సామాజిక విలువలు, క్రమశిక్షణను నేర్పేది ఉపాధ్యాయులే. అనంతరం విద్యార్థులకు మొక్కల పెంపకం, పర్యావరణ సంరక్షణ తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**Source:** Namaste Telangana **Dated:** 06-09-2021